# 5

# యేసు తన యూదా సమాజంలో ఒక అర్హునిగా ఎలా ఉన్నాడు?

పండితులు మరియు సందేహస్తులు యేకమై అసలు యేసు ఏమి చెప్పినాడో, ఏమి చేసినాడో అన్న విషయాలు సంక్షిప్తపరచి రూఢియైన సమాచారాన్ని వెలికి తీయాలని ప్రయత్నించారు. యిక్కడ “చారిత్రాత్మక యేసు” (అంటే యేసు అనే వ్యక్తి ఎవరైతే నిజంగా జీవించాడో) మరియు “విశ్వాసానికి సంబంధించిన క్రీస్తు” అనగా ఎవరిగురించైతే క్రైస్తవులు విశ్వసించినారో వీరిద్దరి మధ్యగల విశేషాలను గుర్తించాలన్న ప్రయత్నంలో యూదా సమాజంలో పుట్టి పెరిగిన యేసును ఆ సమాజ ప్రభావాన్నుండి బైటకు లాగి వేస్తున్నారు. ఉదాహరణకు జీజస్ సెమినార్ సభ్యులు యేసును హెల్లెనిజం (గ్రీకు నాగరికతనుండి) వివరించాలి అని వాదిస్తారు. అంటే యూదా సమాజంనుండి వేరుగా చూపాలని. యిది ఎంతో విడ్డూరం.

యేసును తన యూదా సమకాలికులతో వేరుగా చేయకుండ, ఆయన యూదా సమాజంలో ఒక ప్రముఖునిగా ఆయన బోధల్లో లేదా ఆయన పనుల్లో కనబర్చవలెనని మనం కోరుకుందాం. అంటే అచ్చంగా సువార్తల్లో ఆయనను గూర్చి ఏముందో దాన్ని కనుగొందాం: యూదా మతం యేసు సమయంలో ఎలావుందో ఆ సమయంలో యేసు దాన్ని అనుసరిస్తున్న ఒక యూదునిగా చూద్దాం.

“యేసు తాను జీవించిన యూదా సమాజంలో ఎలా మెలిగినాడు?” అనే ప్రశ్న మనం వేసుకోవాలి. ఆయన తన యూదా మత వారసత్వాన్ని ఎలా నిలుపుకోగల్గినాడు? ఈ ప్రశ్నలకు మనకు ఏదో ఒక జవాబు రానిదే మనం ఒక చరిత్ర పురుషుడైన యేసును గూర్చి ఎలాంటి అవగాహన మనం మన మనసుల్లో చిత్రించుకోలేము అదృష్టవశాత్తు సువార్తలు ఈ విషయంలో మనకనేక సమాచారాలను అందిస్తున్నాయి. అంతేగాక సమకాలిక చరిత్ర రచయితల రచనల ఆధారాలు కూడ ముఖ్యంగా జోసీఫస్ రచనలు సహకరించాయి.

## I. యేసులోని యూదా మత విశ్వాసం

యేసు యూదా మత ప్రతిష్ఠుడని ఎంతో నిష్ఠతో యూదా మతాన్ని అనుసరిస్తు ఆచరిస్తున్నాడనడానికి మనకు దొరికే సూచనలేమిటి? ఈ సువార్తలను మనం ఎదిరించినప్పటికి హెబ్రీ లేఖన భాగాలను యేసు తూచతప్పక ఆచరించి గౌరవించినాడని అర్థమవుతుంది. ఆయన తరచుగా పాత నిబంధనలోని భాగాలను ఎత్తి చూపుతూ దాంట్లోవున్న బోధలను ఆయా సంఘటనలు, ఆయా ప్రముఖుల జీవితాలను గూర్చి ప్రస్తావించినాడు, అందువల్ల యేసు ఆ లేఖన భాగాల ప్రత్యేకతను, వాస్తవాల పట్ల పూర్తి అంగీకారాన్ని వ్యక్తం చేసినాడని స్పష్టమగుచున్నది (ఉదాహరణగా, మత్తయి 11:20–24; 12:1–8; మార్కు 10:17–22; 12:24–27). దీనికితోడు, యేసు లేఖన భాగం పట్ల గౌరవాభిమానాలు కనబర్చినాడు, అంతేకాదు ఆయా భాగాలను వల్లించేవాడు, ఉదాహరించేవాడు కూడ. లూకా 4:1–

13లో చూచినట్టయితే సైతాను శోధనలను యేసు వాక్యం ద్వారానే తిప్పి కొట్టినాడు, ఎదుర్కొన్నాడు, ప్రతిసారి “ఈ విధంగా వ్రాయబడియున్నది” అనే మాటలు వాడి నాడు, ద్వితీయోపదేశకాండంలోని

బాగాలను గుర్తు చేశాడు, ఎత్తి చూపినాడు. కొండమీది ప్రసంగంలో ఆయన ధర్మశాస్త్రాన్ని ఎత్తివేయడానికి రాలేదని దాన్ని నెరవేర్చడానికి, ప్రవక్తలను ఘనపర్చడానికేనని స్పష్టంగా చెప్పినాడు. దాంట్లో వ్రాసినదంతా నెరవేర్చబడాలని నెరవేరాలని ఆయన తన అభిలాషను కనబర్చినాడు. దాంట్లో ఏ భాగాన్ని కూడ విడిచిపెట్టకూడదు. ఆజ్ఞలన్నింటిని తూచతప్పక పాటించాలి అని ఆయన అపేక్షించుచున్నాడు (మత్తయి 5:17-19). లూకా 4:16లో యేసు తన స్వగ్రామమైన నజరేతులోని సునగోగులో (సమాజ మందిరములో) హాజరైనాడు. అక్కడ ప్రవక్తలు వ్రాసిన వాటిని వివరించడంలో పాల్గొన్నాడు.

లూకా 4వ అధ్యాయం “ఆయన ఆచార ప్రకారం సబ్బాతు దినమున సునగోగులో ప్రవేశించినాడు” అని తెలుపుచున్నది. అంటే ఆయన అలవాటు ప్రకారం సునగోగుకు హాజరైనాడని అర్థమవుతుంది. మత్తయి 17:24-27లో యేసు సుంకము చెల్లించడం కూడ చూచిస్తుంది. అరషెకెలు అది దేవాలయ నిర్వహణ నిమిత్తం చెల్లించబడేది. యింకా ముందుకెళ్ళినట్టయితే, యేసు ధర్మశాస్త్రం ఏది చేయమని శాసిస్తు ఉంటుందో అనగా పస్కా సమయంలో దేవాలయానికి వెళ్ళాలని, ఆయన అలాగే వెళ్ళినాడు ఆయన తన శిష్యులతో పస్కానాచరించాడు. యింకా మరికొన్ని సూచనలుకూడ ఆ రోజుల్లో విలసిల్లిన అనేక యూదుల నియమ నిబంధనలు ఒకవేళ అంతగా ఆయనకు యిష్టంలేనప్పటికిని యేసు అంగీకరించాడు (మత్తయి 23:1-3).

యేసు యూదా మతాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో అనుసరించే మతాసక్తిగలవాడని; కాని ఆయన ఒక సమకాలీన యూదా మతంలో ఎక్కడ సరిపోతాడు?

## II. వాస్తవానికి విరుద్ధమైన యూదుల నమ్మకాలు

మొదటి శతాబ్దపు యూద మతంలోని కొన్ని సామాన్యమైన లక్షణాలు యూదులను ఆనాటి ప్రపంచానికి దూరంగా చేశాయి. అలాంటప్పుడు ఆ స్వభావాలేంటి?

### దేవుడొక్కడే

“ఏకైక దేవుడు” అంటే ఒకే దేవుని పట్ల భక్తి శ్రద్ధలు కలిగియుండుట. ఏకైక దేవుని నమ్మేవారు యూదులు, వీరు లోకానికి వేరుగావున్నారు. వీరు ఏక దేవుని నమ్మేవారేగాని ఆయా దేవుళ్ళను దేవతలను పూజించేవారు కాదు అంటే విశ్వంలోని ఆయా శక్తులను అదుపులోవుంచుకునే శక్తులను పూజించేవారు కాదు. ఈ దేవుళ్ళ దేవతలకు వారి మధ్య వారికే ఒకరంటే ఒకరికి పడదు (ఫరో కూడ ఏకైక దేవుని ఆరాధన అనే మతం అనే దాన్ని కలిగివుండాలని ప్రజలపై ఒత్తిడితో వాధించాడు కాని ఆ మతం కొంతకాలమే నిలిచింది) ఈ యూదా మత ప్రతిష్ఠమైన దృక్పథాన్ని షేమా అని పిలుస్తారు: “ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా. నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను” (ద్వితీయోపదేశకాండము 6:4, 5). ఈలాంటి మతపరమైన మూలాంశమైన ప్రమాణాన్ని మతాసక్తిగల యూదులు రోజుకు రెండు

పర్యాయములు వల్లించేవారు. ఇది “పది ఆజ్ఞల్లోని” మొదటి భాగాన్ని ప్రతిబింబిస్తుంది: “నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు” (నిర్గమకాండము 20:3; ద్వితీయోపదేశకాండము 5:7).

ఈ ఏక దేవ ఆరాధికులని పిలువబడిన యూదుల పరిస్థితి రాను రాను ఎలా మారిపోయిందనగా అనాది కాలంలో ఒకరి దైవాలనునొకరు ఆరాధ్యదైవాలుగా ఆరాధించేవారు. ఆ విధానాన్ని సర్వపక్ష సమన్వయం అని పిలిచేవారు. ఈ విధంగా ఈ పద్ధతి సామాన్యమైన అలవాటుగా మార్చబడింది. యూదా జనాంగాన్ని పరిపాలించే నాయకుడెవరైనా సరే వీరు వారి దైవాలనే ఆరాధించాలని ఒత్తిడే తీసుకొని వచ్చేవారు. చరిత్రలో చూచినట్టయితే యూదా ప్రజలమీద అనేక అన్యులైన నాయకులు రాజ్యం చేశారు. మతాసక్తి పరంగా వీరిని వారి వారి దైవాలను ఆరాధించాలని ఆజ్ఞలు జారీచేస్తు లొంగ దీసుకునేవారు. అలాంటి సమయాల్లో యూదా జనాంగం – ప్రవక్తలు తెలిపినట్టు – కొంత వ్యతిరేకతను అయిష్టతను కనబర్చేవారు గాని కాలానుగుణంగా ఆ అధికారులకు చివరకు లొంగిపోయేవారని (యిర్మీయా 2:4–13; యెహెజ్కేలు 8:7–18; 1 రాజులు 18:1–46 చూడు) తెలుస్తుంది.

## ఏర్పర్చుకొనుట

దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధన ప్రకారం (ఆదికాండము 12 మరియు 15), ఈ దేవుడు తన ప్రజలైన ఇశ్రాయేలీయుల ద్వారా లోకానికి రక్షణ ప్రసాదించగలడు అని ఇశ్రాయేలీయులు ఎరిగియున్నారు. దేవుడు తన లోకానికి ఏర్పరచిన విమోచనా కార్యమునకు ఈ ప్రజలు చరిత్రకు ఆధారమైయున్నారు. ఈలాంటి నిశ్చయం వారిని మతపరంగా, జాతీయపరంగా కలిసిపోనియ్యకుండ వారిని వేరుపరచింది. వారు బాబిలోను చెర తర్వాత ఈ విషయం యింకా ఎంతో నిష్ఠతో అనుసరించబడింది ఎందుచేతనంటే శేష జనులు బ్రతుకులీడ్వడానికే మహా యిబ్బందులు పడ్డారు, యిక వేదాంతపరమైన కట్టుబాట్లకు లొంగివుండక తప్పదు. చెర అనంతరం ప్రజలు ఈ విషయాన్ని ఎంతో నిష్ఠతో అనుసరించారో క్షుణ్ణంగా పాత నిబంధన గ్రంథాలు ఎజ్రా నెహెమ్యాల్లో వ్రాయబడియున్నది.

క్రొత్త నిబంధనలో మనం చూచినట్టయితే ప్రత్యేకంగా సువార్తలు చూచినట్టయితే యూదులకు సమరయులకు గల తారతమ్యం ఎన్నిక చేయబడినవారు అంటూ యూదులు సమాజంలో హెచ్చుస్థాయిని కనబరచడం చూస్తాము. సమరయుల పుట్టుపూర్వోత్తరాలు గమనించినట్టయితే అంత స్పష్టంగా లేదు. ఈ సంతతివారెవరంటే బబులోను చెరకు పోయిన వారిలో పాలస్తీనాలో విడిచిపెట్టబడినవారు. వారి పొరుగువారైన అన్య జనులలో వివాహేతర సంబంధాలు కలిగియుండగా పుట్టినవాళ్ళే ఈ సమరయులు. యూదులు బానిసత్వ చెరనుండి విడుదలై తిరిగివచ్చిన తర్వాత సమాజంలో వారికి చెందిన గౌరవాభిమానాలను భద్రపరచుకొంటూ, యిక మిగిలిన సశేష జనం వారికి తలొగ్గకతప్పలేదు. యిక ఈ విరోధ భావాలు శతాబ్దాలుగా కొనసాగాయి. చివరకు యెరూషలేం దేవాలయ పునర్నిర్మాణంలో కూడ సమరయులను యూదులు దూరం చేశారు, కించపరచినారు. అందువల్ల సమరయులంత కలిసి, పాలస్తీనాకు ఉత్తరాన ఉన్న గెరిజీము కొండమీ వారి స్వంత సమాజ మందిరాన్ని నిర్మించుకున్నారు (“సమరయ”). ఈ విషయ ప్రస్తాపనను యేసు మరియు సమరయ స్త్రీతో బావి వద్ద సంభాషణ యోహాను 4వ అధ్యాయంలో గమనించగలం. తర్వాత మంచి

సమరయును గూర్చి యేసు చెప్పిన ఉపమానం ద్వారా యింకా స్పష్టంగా ఊహించగలం. యిలాంటి తృణీకరించబడిన తెగవారు మంచి కార్యాన్ని చేయడం, పేరు ప్రతిష్ఠలుగల యాజకులువలే వీరు చేయవలసిన మంచిని చేయక పోవడం చూస్తే చాలా ఆశ్చర్యం అబ్బురం కలుగుతుంది. ఈ విధంగా యూదులు/సమరయులు ప్రక్క ప్రక్కనే జీవిస్తుండడం చూస్తే వీరు దేవుడెన్నుకొన్న జనాంగంగా ఉన్న ప్రాముఖ్యత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

## ధర్మశాస్త్రం

ఐగుప్తునుండి విమోచించబడినప్పటి కాలానికొకసారి వెనక్కు వెళ్ళి పునర్విమర్శ చేసుకొంటే పది ఆజ్ఞలు పొందడం జరిగింది. ఈ ధర్మశాస్త్రం యూదుల విశ్వాసంలో వారి అనుదిన జీవితంలో వారిపై గొప్ప ప్రభావం కలిగియున్నది. క్రీ.పూ. 586 బాబిలోనీయులు దేవాలయాన్ని ధ్వంసం చేసినప్పటినుండి ఈ ధర్మశాస్త్రం జాతీయంగా క్రమశిక్షణకు ఒకే అధికారంగా చోటుచేసుకుంది. దీనికి రెండే రెండు కారణాలు. ధర్మశాస్త్రం ఎప్పటికి అందుబాటులోవుంది. ఉపయుక్తంగా నిశ్చయంగావుంది. ఉదాహరణకు మొదటిగా దేవాలయం ధ్వంసం అయినప్పటికి, అన్య దేశంలో వారిని నడిపించడానికి యాజకులు లేనప్పటికి, చెరలో బానిసత్వంలో వారు కుమిలి పోతున్నప్పటికి ధర్మశాస్త్రం వారిని నడి పించి స్థిరపరిచింది. రెండవదిగా, వారు ధర్మశాస్త్రాన్ని తూచతప్పకుండా ఆదరించినందున యూదులను యితరులనుండి ప్రత్యేకించబడడం జరిగింది. మరియు వారు ఎక్కడ ఉన్నప్పటికి ఒక ప్రత్యేక జనంగా మనుగడసాగించారు. ఇదంతా కేవలం వారు అనుసరించుచున్న ధర్మశాస్త్రం వల్ల వాస్తవం అని రూడి పర్చబడతుంది, వారు అనుసరించే ఆచారాలు, శుద్ధి అశుద్ధ ఆచార నియమాలు సబ్బాతు ఆచరణ యివన్నీ దీనికిగల కారణాలు, వారు ప్రత్యేకమైన జనాంగంగా ఉండడానికి ఋజువులు.

ఈ ధర్మశాస్త్రం ప్రాధాన్యతనుబట్టి అనగా వారు చెరలోవున్నప్పుడు చెర తర్వాత కూడ జరిగిన కాలంలో సునగోగులు అన్న సంస్థానపరమైన నియమాలు ప్రారంభమైనవి. ఒక విధంగా పాత నిబంధనలో ఈ విషయం ప్రస్తావించనప్పటికి ఈ సునగోగుల ఉనికి యేసు జీవించిన సమయంలో యూదుల మతపరమైన జీవన విధానానికి వాస్తవానికి అద్దంపడుతుంది. ఈ సునగోగులు (సమాజ మందిరం) అనబడునవి, ప్రార్థనా స్థలాలుగాను ధర్మశాస్త్ర పఠనాలయాలుగాను, యూదుల వారి స్వదేశంనుండి చెరకు కొనిపోబడినప్పుడు ఆరాధనా స్థలాలుగా విలసిల్లాయి. అవి రానురాను పాలస్తీనాతోకూడ విస్తరించాయి, ఎందుకంటె కొంతకాలం వరకు దేవాలయం లేదు కాబట్టి ఈ సునగోగులు రబ్బీలు అనబడే బోధకుల చేతుల్లో పడ్డాయి, వీరు ఈ ఆజ్ఞలులో, ధర్మశాస్త్ర బోధనలో ఆరితేరిన వారు అని పిలువబడ్డారు.

## దేవాలయము

ధర్మశాస్త్రం కోరుతున్న యూదుల బల్యార్పణ విధానం, ఆయా సంవత్సరిక పండుగల ఆచరణలు అన్నీ నిర్వహించడానికి యెరూషలేములోని దేవాలయం క్రేంద్రస్థానంగా ఉండేది. ఆ దేవాలయంలో జరిగే ప్రతి సంఘటన సన్నివేశాలన్నీ అక్కడ పరిచర్యలు చేసే యాజక గణం పర్యవేక్షించేవారు, కాబట్టి దేవాలయంలో యూదులకే ప్రత్యేక స్థానం ఉన్నట్లు గమనిస్తున్నాం.

వారి యాజకులు బల్యార్పణలు అర్పించడానికి ఒకే ఒక దేవాలయమున్నది. (సునగోగులో జరిగేది వేరేవిధంగా ఉండేది, ఈ సునగోగులు అనేకమున్నాయి వాటిని సునగోగులోని నాయకులు నిర్వహించేవారు. మరియు ధర్మశాస్త్ర బోధకులు కూడ పర్యవేక్షించేవారు. అక్కడ యాజకులనబడినవారు లేనే లేరు, అర్పణలు కూడ అక్కడ అర్పించబడలేదు.)

ఈ దేవాలయం కేవలం యూదులకే అని ప్రత్యేకత కనబర్చుచున్నప్పటికి, యూదా మతంలో కొన్ని వాదనలు తలెత్తుతున్నాయి. తర్కవాదాలు చోటుచేసుకున్నాయి. రోమీయుల పరిపాలనా కాలంలో ప్రధాన యాజకులును రోమీయులే నియామకం చేసేవారు, ఎందుకంటే దండెత్తి వచ్చే నాయకులకు అండగా వుండడానికోసం. ఈ నాయకులు తరచుగా గమనించినట్టయితే వారు అంతంత మాత్రంగానే చదువు సంధ్యలుగలవారు. లేదా అసలు చదువులేని పామరులుగా ఉండేవారు, రాజకీయ వ్యవహారాల్లో అనవసరంగా తలదూర్చేవారు, ధర్మశాస్త్ర అధికరణలకు అడ్డు తగిలేవారు, చట్టవ్యతిరేకతకు చేయూతనిచ్చేవారు, ఉల్లంఘించేవారు. దీని కారణంగా కొన్ని యూదా గుంపులు, ముఖ్యంగా ఎస్సీన్స్ (Essenes) ఈ ఆలయ సేవనుండి పూర్తిగా విరమించుకున్నారు. అవినీతి వ్యవహారాలవల్ల ఆలయ పరువు ప్రతిష్టలు పూర్తిగా మంటగలిశాయంటూ యాజకత్వంనుండి కూడ పూర్తిగా వైదొలగినారు.

## రాబోవు యుగంలో

అన్యుల బందహస్తాలక్రింద యుగయుగాలుగా నలిగిపోయిన యూదులు ఎప్పుడు ఈ బానిసత్వ విశృంఖలాలనుండి బయటపడతామా ఈ అణచివేతగాళ్ళను దేవాది దేవుడు ఎప్పుడు త్రొక్కివేస్తాడా, దావీదు సొలొమోను దినాల్లోని స్వాతంత్ర్యం గల దేశంగా గతంలోని ఘనతకు తమ దేశాన్ని పునరుద్ధరిస్తాడా అంటూ ఎదురు చూచారు. మెస్సీయ (అభిషిక్తుడు) అనబడిన ఒకనికోసం ఆయన ప్రారంభించిన నాయకునికోసం చేయగల ఒక స్వర్ణ యుగం చూడాలని వారు ఎంతో ఉవ్విళ్ళూరినారు. మెస్సీయ వస్తాడు అనేవారిలో, ఆయన ఎలాంటి తీరులో వస్తాడో అన్న ఊహా గానాలున్నవి. అనేకులైతే ఆయన ఒక గొప్ప యుద్ధ వీరుడైన దావీదు రాజులాంటి "రెండవ దావీదు" ఉద్భవిస్తాడని, రోమా పరిపాలనను త్రోసివేస్తాడని ఇశ్రాయేలును దాని మొదటి ఘనతకు పునరుద్ధరింపజేస్తాడని మెస్సీయ అనే దృక్పథాన్ని కలిగియుండడం కంటె అనేకులైన యూదులు "ఇశ్రాయేలు పునరుద్ధరణకు" ఎదురు చూచారు (అనగా "ఇశ్రాయేలు ఆదరణ" లూకా 2:25) మరియు వాగ్దాన "రాజ్యం" కోసం ఎదురుచూచారు. యిలా ఎదురుతెన్నులు కోసమైన సంఘటనలు, ఘనత స్వాతంత్ర్యాలు గల మంచి పరిస్థితులు కొనితేగలవు అని వారి నమ్మకం.

## వ్యక్తిగత భక్తి శ్రద్ధలు

దేవాలయంలో వారు అర్థించవలసిన అర్పణల నియమ నిబంధనావళి అనుసరిస్తూ ఆయా బహిరంగ పండుగలు జరుపుకొంటూ, మరో ప్రక్క సునగోగులో వారివారి ఆరాధనలు యధావిధిగా జరుపుకొంటునే దేవుని పట్ల వారి వ్యక్తిగత భక్తి భావాలను వ్యక్తం చేసుకొంటున్నారు. ఈ భక్తి శ్రద్ధలు మూడు రకాల నియమాల అనుసరణపై ఆధారపడి యున్నాయి: ప్రార్థన, ఉపవాసము, దానధర్మాలు (బీదలైనవారికి సహాయమందిచడం). యేసు చేసిన కొండమీద ప్రసంగలో ఈ మూడు విషయాల గురించి ప్రత్యేకంగ ప్రస్తావిస్తూ

ఈ విధమైన భక్తిభావాలు ఆచరించడంలో ఒక వ్యక్తి అందరికి బాహాటంగ కనబడునట్లు చేయకూడదు అంటూ ఖండితంగా హెచ్చరించాడు (మత్తయి 6:1-18). యేసు జీవించిన కాలంలో ఈ నమ్మకాలు, ఆచార వ్యవహారాలు యూదులు తూచతప్పక వాడుకగా అనుసరించే ఈ విషయాలను మనం మన మనసులో కలిగియుండి, మరి యూదుల్లో వారిలో వారికి ఎలాంటి వైషామ్యాలున్నాయో ఒక్కసారి గమనిద్దాం.

## III. యూదుల్లోని అంతరంగిక కలహాలు వైషమ్యాలు

మొదటి శతాబ్దపు యూదులు బహు విశేషంగా వారిలో వారు ఒకరినుండి మరొకరు వేరువేరుగా విరుద్ధభావాలతో మెలిగినారు అన్న విషయం మనకు తెలుసు. యేసు జీవించిన కాలములో యూదా మతం బహుపరమైన విభిన్న వ్యత్యాసాలుగల మతంగా వాడుకలోవుంది. ధర్మశాస్త్రాన్ని అనుసరించడంలో ధర్మశాస్త్రాన్ని వివరించడం, విశ్లేషించడం అనుకూలంగా వారివారికి ఆపాదించుకోవడం ఆయా గుంపులు ఆచరిస్తున్నాయి.

**గుంపులు**

(1) *పరిసయ్యులు.* ఈ పరిసయ్యుల గురించి మనం సువార్తల్లో ఎక్కువగా చూస్తుంటాం. ముఖ్యంగా సబ్బాతు ఆచరణలు శుద్ధికి సంబంధించిన ధర్మశాస్త్ర నియమ నిబంధనలలో వారు తరచుగా యేసుకు విరుద్ధంగా వ్యవహరించడం ప్రతికూలత కనబర్చడం జరిగేది. అందుచేత వారిని గురించి మన మనస్సుల్లో కొంత వేరే అభిప్రాయం కలుగుతుంది. ఆ రోజుల్లో ఆరువేలమంది పరిసయ్యులుండేవారని జోసీఫస్ వ్రాస్తున్నాడు. వారు సమాజంలో గొప్ప పేరు ప్రతిష్ఠలు గలవారని తెలుపుచున్నాడు. దాదాపుగా వారంతా మధ్య తరగతి వాణిజ్యకారులు.

ధర్మశాస్త్రాన్ని అనుసరించడమే వారి ప్రధాన బాధ్యతగా భావించేవారు. ఈ ధర్మశాస్త్రాన్ని కాపాడడం కోసం వారు ఒక విధానం అనుసరించేవారు అదేమనగా (కంచవేయడం) లేదా చుట్టూ కంచెవేసి కాపాడడంలాంటిది, అంటే ధర్మశాస్త్రం విధించే చట్టాలకంటె అతి కష్టమైన చట్టాలను నియమించేవారు. దీని వెనుకనున్న ఉద్దేశమేమంటే ఎవడైనా ఆ చుట్టూ ఉన్న కంచె దాటనంతవరకు వాడు ధర్మశాస్త్రాన్ని గౌరవించినట్లేనని, వారు మోషే వ్రాసిన ధర్మశాస్త్రంలో సైతం వారివారి నిర్వచనాలను అంటే వారి స్వంత చట్టాలను ఇరికించేవారు. దానికి వారు "పెద్దలు నియమించిన చట్టాలంటూ" నామకరణం చేస్తూ సమర్థించేవారు, వారు పునరుత్థానాన్ని విశ్వసించేవారు మరణం తరువాత జీవితం ఉందని నమ్మేవారు. దేవదూతలు, దయ్యాలుకూడ ఉన్నవని నమ్మేవారు (అపొస్తలుల కార్యములు 23:8 చూడు).

(2) *సద్దూకయ్యులు.* మొదటి శతాబ్దపు యూదా మత సమాజంలో మరొక గుంపుకు సంబంధించినారు వీరు. అంటే వారు సమాజంలో సంపన్న వర్గానికి చెందినవారు. వారిలో నుండే దేవాలయంలో పరిచర్య చేసే యాజకులు వచ్చారు. పరిసయ్యులు సమాజంలోని అందరిలో గౌరవప్రతిష్ఠలు కల్గినవారైతే ఈ సద్దూకయులు ఆలయంలో దేవాలయంలో జరిగే ప్రతి కార్యకలాపాలను వారే నిర్వహిస్తూ అధికారంతో వ్యవహరించేవారు. హెల్లేనీయుల ప్రాబల్యాన్ని పరిసయ్యులు నిరంతరం ఎదుర్కొంటుంటే సద్దూకయ్యులు వారితో సఖ్యపడుతూ కలిసిమెలసి జీవిస్తున్నారు ఈ విధానంవల్ల అనేకులైన యూదుల కళ్ళలో వారు పడ్డారు,

అనుమానాలకు హేతువులైనారు.

వేదాంతపరంగా చూస్తే సద్దూకయ్యులు ధర్మశాస్త్రాన్ని ఎంతో నిష్ఠతో పాటించేవారు. వారు తోరా (అనగా "ఉపదేశములు") అనే విభాగం వారికి అధికార ప్రాయమైందని స్పష్టంగా భావించేవారు: ఆదికాండము, నిర్గమకాండము, లేవీయకాండము, ద్వితీయోపదేశకాండములను. వారు పరిసయ్యుల ఆచారాలను, తిరస్కరించేవారు. అంతేకాదు మరణం తర్వాత జీవితాన్ని గురించి, దేవదూతలు దురాత్మలు వీటికి సంబంధిత బోధనలను ప్రక్కకు పెట్టేవారు. దీన్ని గురించిన వివరాలు లూకా 20:27–40 విభాగంలో యేసును సద్దూకయ్యులు అనేక ప్రశ్నలు వేయడంలో గమనించగలం.

(3) *ఎస్సీనీయులు* (Essenes). యింతకుముందు మనం చర్చించిన రీతిగా, దేవాలయంలో జరిగే కార్యకలాపాలు నిర్వహించే యాజకులు వ్యవహారాలు అంతా అవినీతి అప్రతిష్టత అని కొందరు యూదులు అభిప్రాయపడినారు. అందువల్ల వారు యూదా సమాజిక జీవనాన్నుండి విడి పోయారు, అది దేవాలయ పరిధికి సంబంధించిన ప్రతి వ్యవహారంనుండి అని చెప్పవచ్చు. ఇదంతా జరిగిస్తున్న గుంపును ఎస్సీనులు అని పిలుస్తారు. ఆ రోజుల్లోనే ఈ ఎస్సీనులకు యెరూషలేములో "ఎస్సీనుల బస్తీ" అని ప్రత్యేకమైన స్థలం కేటా యించబడింది. యేసు జీవించిన కాలంతోనే ఈ ఎస్సీనులు మృత సముద్ర తీరంలో ఉన్న కుమ్రాన్ ప్రాంతంలో ఒక సమాజంగా ఉనికి కలిగియున్నారు. ఈ మృత సముద్ర ప్రతులు, గ్రంథపు చుట్టలకు వీరే ఆధారమన్న నానుడి కలదు. ఈ గ్రంథాలు, ఈ ప్రజల నమ్మకాలు, ఆచార వ్యవహారాలకు అద్దం పడుతున్నాయి.

ఈ ఎస్సీనులను గురించి క్రొత్త నిబంధనలో ఎక్కడా ప్రత్యేకంగ ప్రస్తావించ బడలేదు. కాని జోసీఫస్ ప్రస్తావించుచున్నాడు. దీనికి సంబంధించిన ఆధారం యేసు మాటల్లో (మత్తయి 5:43) చూస్తాము, " 'నీ పొరుగువారిని ప్రేమించి, నీ శత్రువును ద్వేషించుమని' చెప్పబడిన మాట మీరు విన్నారు గదా." పాత నిబంధన అంతటిలో "శత్రువును ద్వేషించుము" అంటూ ఎక్కడ చెప్పబడలేదు. కాని అది ఎస్సీనీయులు బోధ, బహుశ వీళ్ళను ఉద్దేశించే యేసు చెప్పియుండవచ్చు.

(4) *జీలట్స్.* ఈ రోమీయుల పరిపాలన, దురాక్రమణ వారి ఒత్తిడి తట్టుకోలేక ఆసక్తిని నిష్టాపరులైన యూదుల జాతీయులు ఈ రోమీయులను గద్దించాలని ప్రయత్నించారు. వీరినే జీలట్స్ అంటారు. వారి ముఖ్యోద్దేశం "ఇశ్రాయేలు పునరుద్ధరణ" ఈ ఇశ్రాయేలు రాజకీయ స్వాతంత్ర్యతకు ఏది చేయాలన్నా వారు సంసిద్ధమే. వీరిలో అనేకులు పెద్ద ఎత్తున ఉద్యమం లేవనెత్తడం లేదా మరణకాండ సృష్టించడం ద్వారానైనా సరే వారి లక్ష్యాలు సాధించాలని ప్రతిజ్ఞ చేసుకున్నారు.

బహుశ ఈ "జీలట్స్" అనేవారు యూదా మత సమాజంలో ఒక ప్రత్యేక తెగ అయుంటారు లేదా పరిసయ్యులే అయుండచ్చు కూడ. పౌలు ఒక్కసారి అన్నాడు "నా పితరుల పారంపర్యాచారమందు విశేషాసక్తి గలవాడనై" (గలతీయులకు 1:14) మరియు "ఆసక్తి విషయము సంఘమును హింసించువాడనై" (ఫిలిప్పీయులకు 3:6) కాని ఈ రెండు వాక్యభాగాలు కూడ రాజకీయపరమైన జీలేట్స్‌కు చెందడం అనేదాన్ని వ్యక్తం చేయడం లేదు. యిక పౌలు చెప్పుకునే జీలెట్స్ సభ్యత్వం అనేది అంతంత మాత్రంగానే. ఏదెలా ఐతేనేం యేసు శిష్యులలో ఒకడు సీమోను [పేతురు కాదండోయ్] అనబడే వారు ఈ జీలట్స్ అయివున్నాడు

(లూకా 6:15). జీలట్స్ ఈ విషయం ద్వారా ఏమని బయలుపడుతున్నాడంటే, యితడు గతంతో పెద్ద తిరగబడే నాయకుడని, ఈ జీలట్స్ ఉద్యమంతో చురుగ్గా పాల్గొన్న వ్యక్తి అని. మరోవిషయం మనం తెలుసుకోవడం గొప్ప సంచలనాత్మకంగావుంది. అదేమనగా యేసు యొక్క మరొక శిష్యుడు, మత్తయి అనబడినవాడు (లేవీయుడు) సుంకపు వసులు దారుడు యితడు ఒక సంపన్న యూదుడే, యితడు ఈ జీలెట్స్ చేసిన నరమేదంలో వారి కోపాగ్నికి గురైనాడు.

(5) *హేరోదీయునులు.* వీళ్ళ పేరునుబట్టి వీరంతా గొప్ప (సంపన్న) వర్గానికి చెందినవారని అర్థమవుతుంది. వీరు రోమీయుల నియమించే కీలుబొమ్మ రాజుల వ్యవహారంలో రోమీయులతో చేయిగలిపి వారిని ఎంతో ప్రోత్సహిస్తూ స్నేహభావంతో మెలిగినారు. మార్కు సువార్త 3:6లో చూచినట్టయితే యేసుతో వాదించడంలో వారి శత్రువులైన పరిసయ్యులతో సైతం చేయికలిపినారు. మత్తయి 22:15, 16 చూచినట్టయితే సుంకము చెల్లించుటలో ఉన్న చట్టాన్ని ప్రస్తావిస్తూ ప్రశ్నిస్తూ యేసును వలపన్నాలని ఈ హేరోదీయులు ప్రయత్నించారు. ఈ విధానం హేరోదీయులు పంతంపట్టి చేయడానికి తలపెట్టడం ఆవిధంగా యేసును కించపర్చడంలో యిదొక మంచి ఎత్తుగా భావించారు: ఆయన గనుక పన్ను చెల్లించాలి “ఔను” అని చెప్పినట్లయితే ఆయన ప్రజల అభిమానాన్ని పోగొట్టుకుంటాడు. ఆయన గనుక “కాదు” అని చెబితే ఆయన రోమా అధికారుల చట్టాలను ఉల్లంఘిస్తున్నాడు, ప్రభుత్వానికి కట్టుబడడంలేదను నిందమోపేవారే.

(6) *ఆ రాజ్య ప్రజలు.* పాలాస్తీనాలోని అప్పటి ప్రజలు ఎంతో మంది ఈ పైనుదహరింపబడిన తరగతులకు చెందినవారు కారు, వారిని *am ha-aretz* (అంటే, “ఆ దేశ ప్రజలు అని అర్థం” అదేమి వారిని అభిమానించినట్లు కాదు సుమా) వారి వేదాంతపరమైన జ్ఞాన వివేకాలనుబట్టి వారొక ప్రత్యేక తరగతికి చెందినవారనియు వారి ప్రాముఖ్యమైన ఉద్దేశం బదుకుదెరువుకోసమే అని అర్థమవుతుంది. పరిసయ్యులతో గడపడానికి వారికి సమయం లేదు, సద్దూకయ్యులతో పొత్తు కుదుర్చుకోలేదు. ధర్మశాస్త్రానికి సంబంధించిన జగడములు వారికేమిలేవు. హేరోదీయులతో ఎలాంటి రాజకీయ పరమైన చిక్కుముడలు ఏవియు లేవు. యేసును అనుసరించినవారిలో అనేకులైన వారు ఈ తెగనుండి వచ్చినవారే. ఎందుకంటే వారికంతకంటె గత్యంతరం లేదు, మరియు వారు అలావుండడంవల్ల వారుపోగొట్టుకునే దేమిలేదు, వాళ్ళకు యిహలోక అధికారులు, ఆస్తిపాస్తులు కూడ లేవుగదా!

**యేసు ఏమైయున్నాడు?**

ఇలాంటి యూదా సాంప్రదాయాలు అనేక ఆచార వ్యవహారాలుగల యూదా సమాజంలో యేసు ఎలా యిమడగలిగినాడు? ఆయన ఈ గుంపుల్లో ఏ గుంపులోనైనా ఒకే సభ్యునిగావున్నాడా? లేదా ఆయన కూడ ఎవరితో కలవకుండ జీవించాడా?

యేసు ఒక జిలేత్ (Zealot) గుంపువాడు కాదు, ఆయనెప్పుడు రోమాసామ్రాజ్యాన్ని కూలద్రోయడం గురించి ప్రతిపాదింపలేదు. అంతేగాక ఈ జిలేతుల భావాలకు వ్యతిరేకమైన భావాన్ని అనగా శత్రువులను ప్రేమించడం అంటూ బోధించాడు. ఆయన ఒక హేరోదీయుడు కూడ కాదు. ఎందుచేతనంటే ఆయనకు ఆస్థిపాస్తులు, రాజకీయ శక్తి పలుకుబడి కూడ లేనే లేదు. ఆయన యాజక తరగతికి చెందినవాడు కాదు కాబట్టి ఆయన సద్దూకయుడూ

కాదు. యిక్కడ ఒక అభిప్రాయ వాడుకలోవుంది. క్రీస్తు ఆయన బంధువుడైన బాప్తిస్మమిచ్చిన యోహాను ఎస్సీనీయులు వారు యితరులతో కలసేవారు కాదు. అంతేగాక యూదా సమాజంలో సంభవించే ఒడుదుడుకులను ముఖాముఖిగా గట్టిగా ఖండించేవారు (లూకా 3:7–14; మత్తయి 23:1–39). వాస్తవానికి యోహాను, యేసుల వేదాంతం ఎస్సీనులతో పౌలు కంటే కొంత వ్యత్యాసమున్నది, కాని వీరిద్దరిలో ఎవరుకూడ ఎస్సీనుల వార్గానికి చెందినవారు కానే కాదు.[1]

యేసుకు పరిసయ్యులకు మధ్యగల వైషమ్యం వల్ల యీ విషయం గురించి సువార్తలు కూడ చాటుతున్నాయి. కాబట్టి పరిసయ్యులలో వారికి అనుకున్నంత అవగాహన లేదు సరే ఈ విధమైన ఆలోచనంతా తప్పు. యేసు ధర్మశాస్త్రాన్ని గౌరవించాడు పరిసయ్యులతో ఏకీభవించాడు (మత్తయి 5:17–19), మరో ప్రక్క వారు ధర్మశాస్త్రాన్ని ఆత్మీయ విధానంలో నెరవేర్చడంలేదని గట్టిగా హెచ్చరించాడు (మత్తయి 5:20; 23:16–28). మత్తయి 23:1–3లో, ఈ పరిసయ్యుల నాయకత్వానికి లభించిన గౌరవ మర్యాదలను చూచి ఆశ్చర్యపడవలసి వస్తుంది: “అప్పుడు యేసు జనసమూహములతోను తన శిష్యులతోను ఇట్లనెను – శాస్త్రులును పరిసయ్యులును మోషే పీఠమందు కూర్చుండువారు గనుక – వారు మీతో చెప్పువాటినన్నిటిని అనుసరించి గైకొనుడి, అయినను వారి క్రియలచొప్పున చేయకుడి.” పరిసయ్యులు వారేం బోధిస్తున్నారో ఆవిధంగా జీవించడంలో విఫలులైనారు, వారి బోధలు కొన్ని వారికే చెందినట్టు లేవు. యేసు వారి బోధనలను తిప్పికొట్టినాడు పునరుత్థానం మరియు తరువాత జీవిత కొనసాగింపును గూర్చి సద్దూకయ్యుల తప్పుడు అభిప్రాయాల విషయంలో యేసు పరిసయ్యుల ప్రతిపాదనవైపు మొగ్గి వారి పక్షంగా నిలిచాడు (లూకా 20:27–40). అంతేగాక వారికి దేవదూతలు, దురాత్మల ఉనికిని గురించిన అభిప్రాయాలను ఔనంటూ స్పష్టం చేశాడు. లూకా 20:36లో ఆయన దేవదూతల గూర్చి ప్రస్తావించినాడు, అంతేకాదు యేసు దురాత్మలను పారద్రోలడం గురించి అనేక సందర్భాలను కూడ మనం చూస్తాం. కొన్ని కొన్ని సమయాల్లో యేసు పరిసయ్యులతో ఎంతో సావధానంగా స్నేహ భావంతో మాట్లాడినాడు (లూకా 7:36; 11:37; 14:1). “కొందరు పరిసయ్యులు” హేరోదు సంహరించే ఉద్దేశంతో ఉన్నాడు జాగ్రత్త అంటూ యేసును హెచ్చరించారు కూడ (లూకా 13:31). ఒకసారి యేసు శాస్త్రులను, పరిసయ్యులను కూడ ఉద్దేశిస్తూ మీరు “దేవుని రాజ్యానికి చాలా దూరంలో లేరు” అంటూ అభినందించాడు (మార్కు 12:28–34). ఒకసారి ఒక పరిసయ్యుడు యేసు పక్షంగా నిలిచి మాట్లాడినవాడు మరోసారి ఒక సన్‌హెడ్రిన్ సభ్యునితో కలసి (ఇది యూదుల పరిపాలన అధికార సభ) యేసు యొక్క దేహాన్ని సమాధి కార్యక్రమాలు పర్యవేక్షించాడు (యోహాను 3:1; 7:45–52; 19:39, 40).

వాస్తవంగా చూచినట్టయితే యేసు అనేక రీతులుగా పరిసయ్యులతో విబేధించాడు, దానిని సినాసటిక్స్ సువార్తల్లో చూడగలం. వాటిని “పోరాట కథలు” అని నామకరణం చేయవచ్చు, పరిసయ్యులు ఎంతో అత్యాసక్తితో సబ్బాతు నాచరించడం యింకా ఆయన కార్యక్రమాలు, ఆచరణలు చేయకూడదు జాగ్రత్త అంటూ ఆంక్షలు విధించడం చూడగలం కాని యివన్ని మోషే ధర్మశాస్త్రంలో వ్రాయబడినవి. ఈ విషయంలో యేసు అనుసరించిన విధానం ఎలావుందంటే మనిషి యొక్క అక్కరలు అవసరతలు తీర్చడంకంటే సబ్బాతు నాచరించడం ముఖ్యంకాదు అని (మార్కు 2:23–3–5; లూకా 13:10–17). ఆ తార్వాత

యేసు, పరిసయ్యుల యొక్క ఆహార నియమ నిబంధనలను విమర్శించాడు. ఒకడు ఏమి తింటున్నాడో అదివాణ్ణి అపవిత్రం చేయదు గాని అతనిలోనుండి బైటకు వచ్చేదే అతణ్ణి అపవిత్రం చేస్తుంది అన్నాడు (మార్కు 7:14-23).

యేసు యొక్క అభిప్రాయాలు కొద్ది గొప్ప పరిసయ్యుల ఉద్దేశాలతో సమాంతరంగా ఉన్నప్పటికి ఆయనకూడ వారిలో ఒకడని అనడం వాస్తవం కాదు. ఆయన కుటుంబం వెనుకనున్న పుట్టుపూర్వోత్తరాలు, బీదలతో ఆయన సహచర్యం చేయడంలో ఉన్న ఆయన మనస్తత్వం అలవాట్లను చూస్తుంటే ఆయన పరిసయ్యుల తెగకు చెందినవాడు కాదనిపిస్తుంది (లూకా 15:1, 2). కాబట్టి ఆయన "ఆ దేశపు సామాన్య ప్రజానీకంలో ఒకడు" అని మనం గ్రహింపుకురాగలం – దాంట్లోకూడ ఆయన ప్రత్యేకమైన వ్యక్తిగావున్నాడు. అంటే ఆయన యూదా వంశంలోని గొప్ప శాఖనుండి వచ్చినవాడని అర్థం కాదు సుమా! దీనికిమారుగా, ఆయన తలిదండ్రుల దైవ భీతిగల, భక్తి భావాలు అనుసరించే యూదులని అర్థం చేసుకోగలం ఈ విషయం ఆయన పుట్టుకకు సంబంధించిన చరిత్ర కథల్లోనే చూడగలం (మత్తయి 1; 2; లూకా 1; 2).

## ముగింపు

యేసు యొక్క యూదా వంశ పుట్టుపుర్వోత్తరాలను బట్టి ఆయనను అర్థంచేసుకుందామనే ప్రయత్నంమాని, ఆయన కార్యకలాపాలు విస్తృతమైన చరిత్రపాధారాలు మనం గమనిస్తు సాగినట్టయితే అసలు ఆయనేమిటో అన్న విషయాన్ని సవివరంగా గ్రహించగలం. ఒక్క మాటలో చెప్పాలంటే యేసు అనబడిన మెస్సీయ ఒక యూదుడైయున్న యేసు.

సూచన

[1]This is explained in "The Dead Sea Scrolls and the Historical Jesus," the first chapter of James H. Charlesworth, ed. *Jesus and the Dead Sea Scrolls* (New York: Anchor Bible Reference Library, Doubleday, 1992).